మాఘ అమావాస్య జాతర పోస్టర్ ఆవిష్కరణ

దుబ్బ రాజన్న జాతర పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, జనవరి 30: వేములవాడ రూరల్ మండలంలోని నాగాయపల్లి దుబ్బ రాజరాజేశ్వర స్వామి మాఘ అమావాస్య జాతర పోస్టర్‌ను మంగళవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆయన నివాసంలో అవిష్కరించారు. దుబ్బ రాజరాజేశ్వర స్వామి దీవెనలు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నారు. జాతర మహోత్సవం ఫిబ్రవరి 8, 9తేదీల్లో జరుగుతుందని తెలిపారు. గురువారం సాయంత్రం 5.30 గంటలకు పోచమ్మ బోనాలు శుక్రవారం శివ కల్యాణం, రథోత్సవం జరుగుతుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఇక్కడ ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించాలి

- అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యానాయక్
- ఈవీఎం, వీవీప్యాట్‌పై అవగాహన

ఈవీఎం, వీవీ ప్యాట్‌పై అవగాహన కల్పిస్తున్న అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్

కలెక్టరేట్, జనవరి 30: ఈవీఎం, వీవీప్యాట్ ద్వారా ఓటు వేసే విధానంపై ప్రజల కు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యానాయక్ అధికారులను ఆదేశించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ఆవరణలో ఈవీఎం, వీవీప్యాట్లపై అవగాహన ప్రదర్శన కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించి, మాట్లాడారు. వివిధ ప్రాంతాల నుంచి కలెక్టరేట్, ఐడీవోసీలోని ప్రభుత్వ శాఖలకు వచ్చే ప్రజలకు ఓటువేసే విధానంపై అవగాహన కల్పించి, వారి సందేహాలను నివృత్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఇక్కడ సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, కలెక్టరేట్ పర్యవేక్షకుడు శ్రీకాంత్, ఎన్నికల విభాగం నాయబ్ తహసీల్దార్ పాషా, రెహమాన్ ఉన్నారు.

అభివృద్ధి నిరంతర ప్రక్రియ

- రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్
- పలు అభివృద్ధి పనులు ప్రారంభం

ఎల్లారెడ్డిపేట, జనవరి 30: ప్రజల సమస్యలు వింటూ.. అభివృద్ధిని ప్రభుత్వం నిరంతరం కొనసాగిస్తుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట, దుమాలలో ప్రగతి ప్రాంగణాలను మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. డెమోక్రటిక్‌గా అందరి సలహాలు సూచనలు తీసుకుంటామని తెలిపారు. పార్టీలకతీతంగా అభివృద్ధి కోసం పట్టుదలగా పని చేస్తామన్నారు. తర్వాత రాగట్లపల్లి ప్రాథమిక పాఠశాల భవనాన్ని ప్రారంభించారు. ఇక్కడ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎంపీపీ పిల్లి రేణుక, జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, వైస్ ఎంపీపీ కదిరె భాస్కర్, సెస్ డైరెక్టర్ వర్స కృష్ణహరి, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, సర్పంచ్ కదిరె రజిత, ఉప సర్పంచ్ రేండ్ల హన్మంత్ ఉన్నారు.

అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

గంభీరావుపేట, జనవరి 30: కోళ్లమద్దిలో గ్రామ పంచాయతీ భవనం, మండల కేంద్రంలో పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్ సముదాయాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ మంగళవారం ప్రారంభించారు. అంతకు ముందు లింగన్నపేట వేద పాఠశాల వ్యవస్థాపకుడు రాధాకృష్ణశర్మను వారి స్వగృహంలో పరామర్శించారు. ఇక్కడ కలెక్టర్ అనురాగ్‌జయంతి, అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, సర్పంచులు కటకం శ్రీధర్‌పంతులు, ఏనుగు కేశవరావు, ఎంపీపీ వంగ కరుణ, జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, ఎంపీటీసీలు పర్శ స్నేహలత, పర్శరాములు, ఉపసర్పంచ్ సింగారపు నాగరాజుగౌడ్, కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

అభివృద్ధి పనులకు అనుమతిలివ్వండి

రాజన్న సిరిసిల్ల, జనవరి 30 (నమస్తే తెలంగాణ): సిరిసిల్ల పట్టణంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు అనుమతులు ఇప్పించాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, విప్ ఆది శ్రీనివాస్‌కు మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. మంత్రిగా పదవి చేపట్టిన తర్వాత తొలిసారి సిరిసిల్లకు వచ్చిన మంత్రిని వారు సమీకృత కలెక్టరేట్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. విలీన గ్రామాలను పట్టణానికి కలుపుతూ లింక్‌రోడ్లు, మురుగు కాలువలు, జంక్షన్ల అభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వంలో రూ.40కోట్లు కేటాయించిందని, టెండర్ నిర్వహించి పనులు చేపట్టే దశలో ప్రస్తుత ప్రభుత్వ ఆదేశాలతో పనులు నిలిపివేశారని తెలిపారు. సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరగా, మంత్రి సానుకూలంగా స్పందించారు.



గంభీరావుపేట: పంచాయతీ దుకాణాల సముదాయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

యథావిధిగా సీసీఐ కొనుగోళ్లు

కలెక్టరేట్, జనవరి 30: జిల్లాలోని రైతులు పత్తి విక్రయించడానికి ఎలాంటి గడువు తేదీ లేదని, సీసీఐ ద్వారా యథావిధిగా పత్తి కొనుగోళ్లు కొనసాగుతాయని జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల మాత్రమే అవకాశం ఉందంటూ వస్తున్న ప్రచారాన్ని రైతులు నమ్మవద్దని సూచించారు. రైతులు నాణ్యమైన పత్తిని జిల్లాలోని ఏదైనా జిన్నింగ్ మిల్లుకు తీసుకెళ్లి విక్రయించుకోవచ్చని వెల్లడించారు. ఎలాంటి ఆఖరు తేదీని తాము ప్రకటించలేదని తెలిపారు. నాణ్యమైన పత్తిని ఎప్పుడు తీసుకువెళ్లినా సీసీఐ కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు.

అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

సిరిసిల్ల రూరల్, జనవరి 30: గ్రామాల్లో అభివృద్ధి పనులను ఈనెల 31 లోగా పూర్తిచేసి అప్‌లోడ్ చేయాలని ఎంపీడీవో లచ్చాలు పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. తంగళ్లపల్లి మండల పరిషత్‌లో ఆయన కార్యదర్శులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఇక్కడ సూపరింటెండెంట్ విజేందర్‌రెడ్డి, కార్యదర్శులు ఉన్నారు.

రిజర్వేషన్లు కల్పించాలని వినతి

గంభీరావుపేట, జనవరి 30: జనాభా ప్రాతిపదికన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు మంగళవారం వినతి పత్రం అందించారు. ఇక్కడ బీసీ సంక్షేమ సంఘం నాయకులు వేముల అంజాగౌడ్, ఎలుక రాజు, దేవరాజు, రమేశ్‌గౌడ్, శ్రీనివాస్, రాజు, తదితరులు ఉన్నారు.

విత్తన శుద్ధితో పంట రక్షణ

ఎల్లారెడ్డిపేట, జనవరి 30: నువ్వుల్లో విత్తన శుద్ధి చేస్తే పంటకు రక్షణగా ఉంటుందని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు పేర్కొన్నారు. మంగళవారం వారు గొల్లపల్లిలోని నర్సింహారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో నువ్వులను విత్తన శుద్ధిచేసి పంట తొలిదశలో తెగులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. ఇక్కడ విద్యార్థులు సంఘవి, మనస్విని, గోకుల్, మైత్రేయి, శ్రీప్రియ, శ్రీషురెడ్డి, సుష్మాబాయి, ఏఈవో ముకుందం, రైతులు ఉన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

ఎల్లారెడ్డిపేట, జనవరి 30: అనీమియా ముక్త్‌భారత్‌లో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆర్‌బీఎస్‌కే బృందం ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు రక్తహీనత నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. తర్వాత ఐరన్, పోలిక్ యాసిడ్ టాబ్లెట్లను అందించారు. ఇక్కడ వైద్యాధికారి సంధ్యారాణి, సాయి చంద్ర, ఫార్మసిస్ట్ అంజలి, ఏఎన్‌ఎం గౌడరి, ఆశ కార్యకర్త కవిత ఉన్నారు.

సర్కారు బడికి చేయూత

కోనరావుపేట, జనవరి 30: వట్టిమల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పలువురు దాతలు చేయూతనందించారు. నూనె గణేశ్ లక్ష రూపాయల విలువైన కంప్యూటర్లు, మరో లక్షతో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేశారు. అలాగే ఎస్సీ కాలనీలో లక్ష రూపాయలతో హైమాస్ట్ లైట్, గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ విక్కుర్తి ముత్తయ్య, అనసూయ దంపతులు 15 సిమెంట్ బెంచీలు, పాఠశాలకు గడియారం విరాళంగా అందజేశారు. అనంతరం చెకుముకి మండల స్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థినులను అభినందించారు. ఇక్కడ హెచ్‌ఎం తిరుపతిరావు, సర్పంచులు కొమ్ము స్వప్న, మాట్ల అశోక్ ఉన్నారు.

అదనపు తరగతి గదుల ప్రారంభం

ఇల్లంతకుంట, జనవరి 30: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు సహకారంతో నిర్మించిన అదనపు తరగతి గదులను సర్పంచ్ భాగ్యలక్ష్మి, ఎంపీటీసీ నర్సయ్య మంగళవారం ప్రారంభించారు. ఇక్కడ హెచ్‌ఎం ప్రేమలత, మాజీ ఎంపీపీ ఐలయ్య, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

హైమాస్ట్ లైట్లు ప్రారంభం

గంభీరావుపేట, జనవరి 30: మల్లారెడ్డిపేటలో పంచాయతీ నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను మంగళవారం సర్పంచ్ శెట్టి మహేశ్వరి ప్రారంభించారు. కాలనీ వాసుల ఇబ్బందుల దృష్ట్యా ఎస్సీ కాలనీ, ఒడ్డెర కాలనీ కూడలి, హనుమాన్ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంచగా, ఇక నుంచి ప్రజలకు రాత్రిపూట ఇబ్బందులు ఉండని సర్పంచ్ తెలిపారు.

యువతి అదృశ్యం

ఎల్లారెడ్డిపేట (వీర్నపల్లి), జనవరి 30: వీర్నపల్లి మండల కేంద్రానికి చెందిన ఆకుల అశ్విని (21) సోమవారం నుంచి అదృశ్యమైనట్లు ఎస్ఐ రమేశ్‌కుమార్ తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని గాయత్రీ డిగ్రీ కళాశాలలో యువతి చదువుతుండగా సోమవారం కళాశాలకు వెళ్లి వస్తానని తిరిగి రాలేదు. ఆమె సోదరుడు వేణు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు.

యువత ఓటు హక్కు వినియోగించుకోవాలి

వేములవాడ, జనవరి30: యువత ఓటు హక్కు వినియోగించుకోని మంచి నాయకుడిని ఎన్నుకోవాలని బీఆర్ఎస్ విద్యార్థి సంఘం నాయకుడు పోతు అనిల్ కుమార్ సూచించారు. మంగళవారం వేములవాడ పట్టణంలోని ధార్మిక, వాగ్దేవి డిగ్రీ కళాశాలలో బీఆర్ఎస్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఓటు హక్కు గురించి అవగాహన కల్పించారు. ఇక్కడ బీఆర్ఎస్ విద్యార్థి సంఘం నాయకులు తుమ్మల దిలీప్, ఎండీ ఫర్వేజ్, సందీప్, ఎండీ రఫీ, శివ ఉన్నారు.

మహాత్ముడికి నివాళి

అమరులకు 2 నిముషాలు మౌనం పాటించి నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్లు, సిబ్బంది

ఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద మహాత్ముడికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి

వేములవాడ, జనవరి 30: జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి ఘన నివాళులర్పించారు. స్వాతంత్ర ఉద్యమంలో బాపూజీ సేవలను కొనియాడారు.

అమరులకు ఘన నివాళి

కలెక్టరేట్, జనవరి 30: స్వాతంత్ర ఉద్యమ సాధనలో ప్రాణాలను త్యాగం చేసిన అమరులను స్మరించుకుంటూ అదనపు కలెక్టర్లు ఎన్ ఖీమ్యానాయక్, పూజారి గౌతమి రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. ఈ మేరకు మంగళవారం సమీకృత కలెక్టరేట్‌లో ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది అమరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను ఏటా జనవరి 30న స్మరించుకుంటూ నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు. మహాత్ముడి గొప్ప ఆలోచనలను ప్రజల్లోకి మరింత తీసుకువెళ్లేందుకు సమష్టిగా ప్రయత్నించాలన్నారు. అమరవీరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలన్నారు. కార్యక్రమంలో డీపీఆర్వో మామిండ్ల దశరథం, కలెక్టరేట్ విభాగాల పర్యవేక్షకులు శ్రీకాంత్, రమేశ్, ఈడీఎం శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

తొలిరోజు ఆరాధనోత్సవాలు

వేములవాడ టౌన్, జనవరి 30: త్యాగరాజ ఆరాధనోత్సవాలు రాజన్న సన్నిధిలో మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 10:30గంటలకు వీ జ్యోత్స్నలక్ష్మి, సువర్ణ, కొరిడె నరహరి శర్మ, సతీశ్, మంజుల, రేవతి, సునీత కళా బృందం ఆలపించిన పంచరత్న గీతాలు సంగీత ప్రియులు, శ్రోతలను అలరించాయి. మధ్యాహ్నం 3 గంటలకు స్వర్ణలత భాగవతార్ చెప్పిన హరికథ శ్రోతలను ఆనందపరవశుల్ని చేసింది. 4:30గంటలకు పద్మప్రియ బృందం సంగీత కచేరి, 5:30 గంటలకు గుమ్మడి జ నార్దన్, శ్రీమతి వాణి సితార సోలో కచేరి, 6:30గంటలకు ఉమాదేవి సంగీత కచేరి, 7:30 గంటలకు మంగళంపల్లి స్వర్ణలత శాస్త్రీయ సంగీత కచేరి ఆద్యంతం శ్రోతలను ఆనందపరవశుల్ని చేశాయి. రాత్రి 8.30కు జీ రేఖ బృందం నృత్యప్రదర్శన, 9:30గంటలకు దుర్గాభవాని నాట్యమండలి భక్తతులసీదాస్ చరిత్రపై పౌరాణిక నాటక ప్రదర్శన ఆకట్టుకున్నది. కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్, వేద పండితులు, అర్చకులు, ఏఈవోలు, పర్యవేక్షకులు, సంగీత, సాహిత్యప్రియులు, ఉత్సవఇన్‌చార్జి కొంటికర్ల రామయ్యశర్మ ఉన్నారు.

పంచరత్నగానం చేస్తున్న బుర్ర అరుణ బృందం

ఈజీఎస్‌లో బయటపడిన అక్రమాలు

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ అరుణ

కోనరావుపేట, జనవరి 30: మండలంలోని పలు గ్రామాల్లో ఈ నెల 23 నుంచి 28 వరకు ఉపాధిహామీ తనిఖీ బృందాలు పర్యటించి గ్రామస్థాయిలో జరిగిన అవకతవకలను పరిశీలించారు. పనుల్లో జరిగిన అవినీతిని మంగళవారం మండల పరిషత్ ఆవరణలో చేపట్టిన 14వ సామాజిక తనిఖీలో వివరించారు. అవెన్యూ, సామూహిక ప్లాంటేషన్‌లో మొక్కలు, రోడ్డు పనులు, చెరువు, కుంటల్లో చేసిన పూడికతీత, కూలీ పని చేసిన మస్టర్లలో అధికారులు సంతకాలను ఫోర్జరీ చేశారు. పంచాయతీరాజ్‌శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన సీసీ రోడ్లకు సంబంధించిన రూ.4,81,430 ఎంబీ రికార్డులను అధికారులు మాయం చేశారు. దీంతో అవినీతిలో రూ.11,836 రికవరి కోసం ఆదేశించగా, విధుల నిర్లక్ష్యానికి రూ.11వేల జరిమానా విధించారు. దీంతో ఉపాధి పనుల్లో జరిగిన అవినీతి, అక్రమాలకు అడ్డుకట్ట వేయడంలో మండల స్థాయి అధికారులు పూర్తిగా విఫలం కావడంతో ఉన్నతాధికారులు అగ్రహం వ్యక్తం చేశారు. కాగా, సామాజిక తనిఖీ కార్యక్రమానికి ప్రజలెవరూ హాజరుకాలేదు. కార్యక్రమానికి జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ హాజరై, మాట్లాడారు. గ్రామాల్లో ఉపాధిహామీ పనులు సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. ఇక్కడ అదనపు పీడీ మదన్‌మోహన్, ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీవో శ్రీనివాస్, టీఏలు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319428-All

LOST DOCUMENT
పొల్సాని తిరుపతిరావు S/o. గోపాల్‌రావు, H.No. 2-50, గ్రా॥ నగురం, మం॥ జమ్మికుంట నుండి జమ్మికుంట పట్టణానికి వస్తుండగా మార్గమధ్యలో డాక్యుమెంట్ నెం. 2488/2011 గల ఒరిజినల్ కాపీ పడిపోయినది. దొరికిన వారు సంప్ర॥ 87906 00055

CHANGE OF NAME
★I, GORITYALA SRIVANI, W/o. Venkata Kishan, R/o. 8-3-308/A/1, Ramchandrapur Colony, Karimnagar, TS. Changed My Name as GORITYALA SREEVANI, W/o. Venkata Kishan.
NT-319680

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం

- ఎస్పీ అఖిల్ మహాజన్

పెద్దలింగాపూర్‌లో సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

ఇల్లంతకుంట, జనవరి 30: గ్రామాల్లో సీసీ కెమెరాలు ఉన్నప్పుడే నేరాలు తగ్గుతాయని ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. మంగళవారం పెద్దలింగాపూర్‌లో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించి, మాట్లాడారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో చోరీలు, గొడవలు తగ్గుతాయని, రోడ్డు ప్రమాదాలు, వైన్‌స్నాచింగ్‌ను అరికట్టే అవకాశం ఉందన్నారు. గ్రామంలో ప్రజలందరూ మమేకమై సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటుకు సహకరించిన ఒలాద్రి సత్యనారాయణరెడ్డి, గొడిసెల మల్లేశం, మహిళా సంఘాల సభ్యులు, సర్పంచ్, ఉప సర్పంచ్, ఎంపీటీసీలను అభినందించారు. ఇక్కడ సీఐ సదన్ కుమార్, సర్పంచ్ గొడిసెల జితేందర్‌గౌడ్, ఎంపీటీసీ కరివెద స్వప్న, ఉప సర్పంచ్ ఎద్దు కుమార్, ఎస్ఐ సుధాకర్, తదితరులు ఉన్నారు.

పదవులు శాశ్వతం కాదు

- ఎంపీపీ బూర వజ్రమ్మ

అనుపురం సర్పంచ్‌ను సన్మానిస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ

వేములవాడ రూరల్, జనవరి 30: రాజకీయ నాయకులకు పదవులు శాశ్వతం కాదని, పదవీలో ఉన్నప్పుడు చేసిన సేవలు, పనులు గుర్తుంటాయని వేములవాడ ఎంపీపీ బూర వజ్రమ్మ, జడ్పీటీసీ మ్యాకల రవి పేర్కొన్నారు. మంగళవారం వేములవాడ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు తమ ఎజెండా అంశాలను వివరించారు. ఇటీవల మారుపాకలో పల్లె దవాఖాన ప్రారంభోత్సవానికి తమకు ఆహ్వానం అందలేదని వైద్యులపై వైస్ ఎంపీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. పదవీకాలం ముగియడంతో సర్పంచులను సన్మానించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న బిల్లులతోపాటు చేసిన పనులకు బిల్లులు ఇప్పించాలని సమావేశం దృష్టికి సర్పంచులు తీసుకెళ్లారు. కడ వైస్‌ఎంపీపీ ఆర్సీరావు, సెస్ డైరెక్టర్ రేగులపాటి హరిచరణ్‌రావు, ఎంపీడీవో శ్రీధర్, డీఈ, ఏఈలు, పశు వైద్యాధికారి, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యదర్శులు, పాల్గొన్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

సర్పంచులను సన్మానిస్తున్న ఎంపీడీవో నరేశ్‌కుమార్, అధికారులు

వీర్నపల్లి, జనవరి30: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మాలోత్ భూల అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం మంగళవారం సాదాసీదాగా జరిగింది. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు తమ బిల్లులు ప్రభుత్వం మంజూరు చేసేలా చొరవ తీసుకొని సభ దృష్టికి తీసుకొచ్చారు. పదవీ కాలం పూర్తి కావడానికి వస్తున్న ఇంతవరకు బిల్లులు రాలేదని అవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ప్రభుత్వ భవనాలు, రెండు వరుసల రోడ్డు నిర్మాణం త్వరగా చేపట్టాలని వీర్నపల్లి సర్పంచ్ దినకర్ కోరారు. గతంలో వడగండ్ల వానకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వీర్నపల్లి ఎంపీటీసీ అరుణ్‌కుమార్ అన్నారు. అనంతరం అధికారులు అన్ని గ్రామాల సర్పంచులను సన్మానించారు. ఇక్కడ ఏఎంసీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు ఎడ్ల సాగర్, సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, తహసీల్దార్ ఉమారాణి, వైస్ ఎంపీపీ ఈసంపల్లి హేమ, బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోత్ సురేశ్‌నాయక్, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు ఉన్నారు.

దేవాదాయ శాఖలో ఏఈఓలపై ఆరోపణలు

- శాఖాపరమైన చర్యలపై కమిషనర్ దృష్టి
- వేములవాడ, కొండగట్టు, కొమురవెల్లి ఆలయ ఉద్యోగులపై పడనున్న బదిలీ వేటు?

వేములవాడ రాజన్న ఆలయం

వేములవాడ, జనవరి 30: రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలైన వేములవాడ, కొండగట్టు, కొమురవెల్లిలో పనిచేస్తున్న (సహాయ కార్యనిర్వహణాధికారులు) ఏఈఓలపై అవినీతి ఆరోపణలు వస్తుండగా దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్ ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిసింది. శాఖాపరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఈనేపథ్యంలో ఆలయ ఏఈవోలను బదిలీ చేస్తారని దేవాదాయ శాఖలో పెద్ద చర్చ జరుగుతోంది. బాసర ఆలయంలో పనిచేస్తున్న ఏఈఓపై తీవ్రమైన అవినీతి ఆరోపణలు రాగా, రెండేళ్ల క్రితమే కొమురవెల్లికి బదిలీ చేశారు. ఆరోపణలు రుజువు కాగా, సస్పెన్షన్‌లకు గురవుతూ అక్కడే విధులు నిర్వర్తిస్తున్నారు. కొమురవెల్లి ఆలయంలో పనిచేస్తున్న మరో ఏఈఓపై కూడా ఆరోపణలు రావడంతో శాఖాపరమైన చర్యలు తీసుకొని ఏడాది క్రితమే అతనిని మెదక్ జిల్లా దేవాదాయ శాఖ ఏసీ కార్యాలయానికి డిప్యూటేషన్‌పై బదిలీ చేశారు. దీనిపై అతను కోర్టును ఆశ్రయించి డిప్యూటేషన్‌ను రద్దు చేసుకొని తిరిగి కొమురవెల్లి ఆలయంలో విధుల్లో చేరినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా వేములవాడ రాజన్న ఆలయంలో పనిచేస్తున్న నలుగురు ఏఈవోలపై ఇప్పటికే అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయి. విజిలెన్స్ తనిఖీలు, ఇతర ఆరోపణలున్న వారిని కూడా బదిలీ చేసేందుకు దేవాదాయశాఖ దృష్టి సారించింది. ఇందులో భాగంగా కొందరిని ఇతర దేవాలయాలకు బదిలీ చేయడంపై కసరత్తు చేస్తోంది. అలాగే, కొండగట్టు ఆలయంలో పనిచేస్తున్న ఏఈఓ కూడా వేములవాడకు వచ్చేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇందులో ఒకరిని కొండగట్టు, ఒకరిని కరీంనగర్ ఏసీ కార్యాలయానికి, మరొకరిని కొమురవెల్లికి బదిలీ చేసే అవకాశాలున్నాయని ఆలయ వర్గాల్లో జోరుగా వినిపిస్తోంది. కొమురవెల్లిలో పనిచేస్తున్న ఏఈఓ ఒకరు వేములవాడ లేదా కొండగట్టుకు బదిలీ అయ్యే అవకాశం ఉంది. శాఖాపరమైన చర్యల్లో భాగంగా బదిలీలు చేపట్టేందుకు దృష్టి సారించినా అనుకూలమైన పోస్టింగ్‌ల కోసం కూడా భారీగానే పైరవీలు జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

భవనం పైనుంచి పడి భక్తుడికి గాయాలు

వేములవాడ, జనవరి 30: రాజన్న దర్శనానికి వచ్చిన భక్తుడు విడిది చేసిన నందీశ్వర వసతి సముదాయం భవనం పైనుంచి మంగళవారం రాత్రి కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వరంగల్ జిల్లా సంగెం మండలం వంజపల్లికి చెందిన రాజేందర్ కుటుంబ సభ్యులతో సోమవారం రాజన్నకు, మంగళవారం బద్ది పోచమ్మకు మొక్కులు చెల్లించుకున్నారు. అయితే, రాత్రి రెండో అంతస్తు నుంచి ప్రమాదవశాత్తు భవనం పైనుంచి కింద కాంపౌండ్‌కు ఉన్న ఊచలపై పడ్డాడు. దీంతో ఎడమ కాలు మోకాలికి, తలకు గాయ